## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు



RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు · మండల · నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను


Contact Number : 9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 56 ఎడిటర్ :పెనుగొండ సతీష్ మంగళవారం 30 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00


# బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

**- హర్షం వ్యక్తం చేసిన మంత్రులు**
**- వేడుకకు హాజరైన అందాల ముద్దుగుమ్మలు**





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నందుకు మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణా రావులు హర్షం వ్యక్తం చేశారు.

2లో

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

- సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ
- ప్రభుత్వంపై బిఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రజా పాలన ప్రకారం

2లో






**- బిసి రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లియర్**
**- మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ**
**- తొలుత ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు**
**- తరవాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక**
**- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు.

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు-తొలివిడత**

నామినేషన్ల స్వీకరణ : అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ : అక్టోబర్ 11
పరిశీలన : అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15
ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు-రెండో విడత**

నామినేషన్ల స్వీకరణ : అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ : అక్టోబర్ 15
పరిశీలన : అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ : అక్టోబర్ 19
ఎన్నికల తేదీ : అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు-నవంబర్ 11

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-తొలి విడత**

నామినేషన్ల స్వీకరణ : అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ : అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ : అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు : అక్టోబర్ 31

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత**

నామినేషన్ల స్వీకరణ : అక్టోబర్ 21
చివరి తేదీ : అక్టోబర్ 23
పరిశీలన : అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ : అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు : నవంబర్ 4

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత**

నామినేషన్ల స్వీకరణ : అక్టోబర్ 25
చివరి తేదీ : అక్టోబర్ 27
పరిశీలన : అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ : అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు : నవంబర్ 8

ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు.

2లో

### రిజర్వేషన్లతో బీసీ బిడ్డలకు

# పండుగ వాతావరణం

**- ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు**
**- మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : ప్రజలందరికీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. దసరా కంటే ముందే బీసీ బిడ్డలకు పండుగ వాతావరణం వచ్చిందన్నారు. మాతృమూర్తికి ప్రసవ వేదన అనేది ప్రకృతి ఇచ్చిన వరమని.. అలాగే 42 శాతం రిజర్వేషన్లు బీసీ బిడ్డలకు ఇచ్చిన వరంగా పేర్కొన్నారు. 'మేము ఎంతో మాకు అంతా వాటా' అని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేశారని.. కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని... ఎవరి నోటి కాడ ముద్ద లాక్కోవడం లేదని స్పష్టం చేశారు.

2లో

### ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి

# సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించు కునే ఈ గొప్ప పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే వారి ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అని సీఎం పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి

2లో



### బాకీ కార్డుతో

# రేవంత్ సర్కార్ భరతం పడతాం

**- కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం**
**- రోమ్ తగలబడుతుంటే నీరోలా రేవంత్ రెడ్డి తీరు**
**- గల్లీ నుంచి ఢిల్లీ దాకా గులాబీదే హవా..**
**- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు**
**- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో**
**- బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ సీనియర్ నేత ప్రదీప్ చౌదరి**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 29:కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని, తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్య మంత్రిగా కోరు కుంటు న్నాయన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజ కవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు

2లో

# ప్రపంచంలోనే బతుకమ్మకు ప్రత్యేక స్థానం

### మాజీ మంత్రి హరీశ్‌రావు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిన పండగ.. బతుకమ్మ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కొండపాక మండలం మర్పడ్గ శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ సంతాన మల్లిఖార్జున స్వామివారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ప్రస్థానం తో పాటు ప్రత్యేక రాష్ట్ర సాధనతో ఈ పండుగలు విశ్వ విఖ్యాతమ య్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైందో.. నాటి నుంచి ఈ బతుకమ్మకు చాలా గొప్ప గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

2లో

# స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం

### - బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వంస్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం..

2లో

# రాష్ట్రంలో ఫుల్‌గా రియల్‌ఎస్టేట్ దందా

మొదటిపేజీ తరువాయి

ఎస్టేట్ దందా ఫుల్‌గా నడుస్తున్నదని ఆరోపించారు. ఓ పథకం ప్రకారం ఎల్ అండ్ టీ సంస్థపై ఒత్తిడి తెచ్చి హైదరాబాద్ మెట్రో నుంచి తప్పించారని, తద్వారా రూ.వెయ్యి కోట్లు లాభం పొందాడన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోకు ఉన్న రూ.35వేల కోట్ల ఆస్తులను ఆదాని, మెగాకి కట్టబెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ ప్రజలను మోసం చేసి తెలంగాణ ప్రజలపై రుద్దాలని చూస్తున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంటేనే ప్రజలకు ఒక జోక్ అయిందని ఎద్దేవా చేశారు. పెరుగుతున్న జనాభాకు ఇంకో 50 ఏండ్లకు సరిపోయే పద్ధతుల్లో మెట్రోను మూడు ఫేజ్‌ల్లో విస్తరించాలని కేసీఆర్ ఆనాడు చెప్పారని గుర్తుచేశారు. దీనికి క్యాబినెట్ సమావేశంలో చర్చ చేసి, మంత్రుల అభిప్రాయాలను తీసుకొని అవసరమున్న చోట మెట్రో విస్తరణ చేయడానికి ప్రణాళికలు చేశారని తెలిపారు. మూడు ఫేజ్‌ల్లో హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలకు అనువుగా ఉండేవిధంగా, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కలుపుతూ మెట్రోను కట్టాలని కేసీఆర్ ప్రణాళికలు చేశారన్నారు. ముఖ్యమంత్రి ఒక మాట మాట్లాడితే, మంత్రులు, ఎమ్మెల్యేలు మరో మాట మాట్లాడుతున్నారు. ఫ్యూచర్ లేని సిటీ ఫ్యూచర్ సిటీ అన్నారు. జనమే లేని చోట, ఇండ్లు లేని చోట, జనావాసాలు లేని చోట ఫోర్త్ సిటీకి రోడ్లు వేస్తా, మెట్రో తీసుకోపోతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని మండిపడ్డారు. గురుశిష్యులు ఇద్దరు కలిసి ఒకే రైలులో అమరావతికి వెళ్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క తట్టెడు మట్టి కూడా వేయలేదు. ఇల్లు లేని దగ్గర రోడ్లు వేయడం రేవంత్ మూర?త్వమే అవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి అని ప్రజలు నమ్మడం లేదని, ఈ ప్రభుత్వంపై విశ్వాసం లేదన్నారు.వీళ్ళు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా?. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మైక్ ముందు ట్రిపుల్ ఆర్ రోడ్డు వెంటనే పూర్తి చేస్తామని అంటాడు.. బాధితులు వెళ్తే అది ఇప్పట్లో అవ్వదు వెళ్లిపోండి అని అంటాడు. సినిమాలకు ముందు రోజు టికెట్ రేట్లు పెంచితే, తనకు తెలియకుండా పెంచారు అని అంటాడని విమర్శించారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు లిక్కర్ బ్రాండ్లను తనకు తెలియకుండా మార్చారని, నోటిఫికేషన్లు ఇచ్చారని అంటాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుద్యోగులకు ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసింది అంటాడు.. మళ్ళీ పొద్దుగాల రేవంత్ రెడ్డికి, నాకు మధ్య గ్యాప్ ఏమి లేదని అంటాడని ఎద్దేవా చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ ప్రభుత్వంలో కమిషన్ల దందా నడుస్తుంది.. పొల్యూషన్ చేస్తున్న కంపెనీలను తగలబెడుతా అని అంటాడు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నా నియోజకవర్గంలో వరదలు వచ్చాయి, మా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశాడు. ప్రపంచ బ్యాంకు కేంద్రం అనుమతి లేకుంటే రాష్ట్ర ప్రభుత్వానికే అప్పు ఇవ్వదు, ఆయన తన నియోజకవర్గానికి అప్పు ఇవ్వాలని లేఖ రాశాడు. చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసలు రిజర్వేషన్లే సరిగ్గా చేయలేదని చీఫ్ సెక్రటరీకి లేఖ రాశాడు. అసలు ఈ ప్రభుత్వంలో ఏం నడుస్తుందని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

# రిజర్వేషన్లతో బీసీ బిడ్డలకు పండుగ వాతావరణం

మొదటిపేజీ తరువాయి

వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లలో ఇంకా వాటా రావాలి కానీ కుదించుకొని 42 శాతం రావాలి అని అడుగుతున్నామని చెప్పుకొచ్చారు. పార్టీ మెప్పు కోసం, నాయకుల మెప్పు కోసం ఎవరూ మాట్లాడి సమాజంలో తలవంపులు తెచ్చుకోవద్దని అన్ని పార్టీల బీసీ నాయకులకు తాము కోరుతున్నామన్నారు. ఇది న్యాయపరమైన కోరికగా వెల్లడించారు.రిజర్వేషన్లు అమలు కాకపోతే బీసీ బిడ్డలు ఇంకా వెనకబడిపోతారన్నారు. జయలలిత బీసీ రిజర్వేషన్లు పెంచి 9 షెడ్యూలు పెట్టినప్పుడు జయలలిత పార్టీ కేంద్రంలో అధికారంలో లేదని తెలిపారు. రాష్ట్రాల్లో ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టి కేంద్రం బిల్లుకు ఆమోదం తెలపాలని అన్నారు. 'అంతేకాని మీరే హామీ ఇచ్చారు.... మీరే చేయాలి అని బట్ట కాల్చి మీద వేస్తాం అంటే ఎలా?' అని మండిపడ్డారు. రాష్ట్ర పరిధిలో ఉన్న అన్ని ప్రయత్నాలు చేశామని....ఇప్పుడు కేంద్రం చేయాలన్నారు. అది చేయకపోగా అనుమానాలు ఉన్నాయి అంటున్నారని... అనుమానాలు ఉంటే వ్యక్తం చేయమని కూడా చెప్పామన్నారు. అవేమీ చేయకుండా బీజేపీ నాయకులు కాళ్లలో కట్టె పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలందరికీ పోటీ చేసే అవకాశం దొరికింది... దయచేసి అన్ని వర్గాలు సహకరించాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి కోరారు.

# ప్రపంచంలోనే బతుకమ్మకు ప్రత్యేక స్థానం

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మని రాష్ట్ర పండుగగా జరుపుకున్నామన్నారు. ఏ దేశంలో ఉన్నా.. ఎక్కడున్నా తెలంగాణ వాళ్ళు చాలా గొప్పగా ఈ బతుకమ్మ పండగను జరుపుకుంటారని వివరించారు. ఈ పండుగ వెనుక సైన్స్ కూడా ఉందన్నారు. కొత్తగా వచ్చిన వర్షపు నీటిలో కీటకాలు ఉంటాయని.. వాటిని శుభ్రం చేయటం కోసం తంగేడు, గునుగు పువ్వులను నీటిలో వేస్తారన్నారు. దీని వల్ల నీరు పరిశుభ్రమవుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తాను ప్రార్థించానన్నారు. ఈ రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు.

# స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం

మొదటిపేజీ తరువాయి

రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు. తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు. ఇంకో నాలుగు జిల్లాల్లో యాత్ర చేయాల్సి ఉందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను తామే గెలువబోతున్నామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.



# బాకీ కార్డుతో రేవంత్ సర్కార్ భరతం పడతాం

మొదటిపేజీ తరువాయి

ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా మాట్లాడిన కేటీఆర్, తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు,విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

# బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

మొదటిపేజీ తరువాయి



గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు.ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించు కోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయి. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు. ఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. ఇలా తెలంగాణ పూల సింగిడి.. ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మరో అరుదైన ఘనత దక్కించుకుంది. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని సోమవారం సరూర్ నగర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరూర్ నగర్ స్టేడియంలో 63 అడుగులు ఎత్తు, 11 అడుగుల వెడల్పు, 7 టన్నుల బరువుతో భారీ బతుకమ్మను ఏర్పాటు చేశారు. ఆకాశాన్నంటే ఈ 63 అడుగుల మెగా బతుకమ్మ 'అతిపెద్ద బతుకమ్మ'గా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. దీంతో పాటు బతుకమ్మ మరో ఘనత దక్కించుకుంది. ఈ 63 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ 1354 మంది మహిళలు ఒకేసారి ఆడిపాడారు. దీంతో ఒకేసారి ఎక్కువ మంది మహిళలు ఆడిపాడిన తెలంగాణ జానపద నృత్యంగా బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ నమోదు చేసింది. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు స్వయంగా పరిశీలించి ఈ మేరకు ప్రకటన చేశారు. తెలంగాణ పూల సింగిడి బతుకమ్మ 2 గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించడం పట్ల మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ..బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటామని అన్నారు.బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఆడబిడ్డలు అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ... గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని మహిళలు నిరూపించారన్నారు. ఏ రంగంలోనైనా ముందుడుగు వేస్తామని అన్నారు. ఇంతగొప్ప కార్యక్రమం చేసిన సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. బతుకమ్మకు ప్రతిష్టాత్మక గిన్నిస్ రికార్డ్ కోసం రెండు నెలలుగా కృషి చేసి కార్యక్రమం విజయవంతం చేసిన అందిరికి ఈ సందర్భంగా సీతక్క అభినందలు తెలియజేశారు. సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ వేడుకలకు మిస్ వరల్డ్ ముద్దుగుమ్మలు హాజరై.. స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. థాయ్‌లాండ్‌కు చెందిన మిస్ వరల్డ్ ఒపాల్ సుచత చువాంగ్ పాల్గొని బతుకమ్మను వేడుకలను తిలకించారు. అనంతరం మంత్రి సీతక్కతో కలిసి అందాల భామలు బతుకమ్మ ఆడారు. ఈ మేరకు మిస్ వరల్డ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కల్చర్ అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపింది. కాగా, తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి.. చరిత్ర సృష్టించాయి. గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను ప్రభుత్వం చేపట్టింది. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది.

# 'స్థానిక' పోరుకు మోగిన నగారా

మొదటిపేజీ తరువాయి

ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ మొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు.

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

మొదటిపేజీ తరువాయి

వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృద యాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరో సా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షల తో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు.

# ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి

ఆకాంక్షించారు. ముఖ్యంగా 'ఎంగిలిపూల' నుంచి 'సద్దుల బతుకమ్మ' వరకూ తొమ్మిది రోజుల పాటు సాగిన ఈ పండుగలో ఆడపడుచులు బతుకమ్మలను పేర్చి, చుట్టూ తిరుగుతూ ఆడే ఆట, పాటలతో ఆనందంగా గడిపారని తెలిపారు. బతుకమ్మ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల జీవితాల్లో అంతర్భాగమని సీఎం అన్నారు.



## ప్రత్యేక పూజలతో ప్రకాశిస్తున్న యాదాద్రి క్షేత్రం

### ప్రధానార్చకులు కాండూరి వెంకట చార్యులు వెల్లడి

యాదగికొండ, సెప్టెంబర్ 29(ఆకాంక్ష) : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం మూల నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం నుండి గురువారం వరకు అనగా... మూల నక్షత్రం నుండి శ్రవణా నక్షత్రం వరకు త్రయాహ్నిక దీక్షాపూర్వకముగా ..శ్రీ పాంచరాత్ర ఆగమాను సారముగా శ్రీమహాలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో కలశస్థాపన పూర్వక విశేష ఆరాధన, సహస్రనామ అర్చనలు చేస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకట చార్యులు తెలిపారు. తొలి రోజు సోమవారం విష్వక్సేన ఆరాధనతో ప్రారంభించారు .ప్రతి రోజు ఉదయం, సాయంత్రం అమ్మవారి సన్నిధిలో...విశేషముగా పూజాకార్యక్రమాలు నిర్వహిస్తామని కూడాప్రధానార్చకులు కాండూరి వేంకటాచార్యులు తెలిపారు.



## కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మను అలంకరించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్(ఆకాంక్ష) : సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తన నివాసంలో ఘనంగా బతుకమ్మను అలంకరించారు. సతీమణి స్నేహలత, కూతురు నందినితో కలిసి ఆయన బతుకమ్మను పేర్చి పూలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ%ి% "సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక. మన సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వాన్ని కొత్త తరాలకు పరిచయం చేసే పండుగ ఇది. రాష్ట్రంలోని ప్రతి ఇంటిలో సంతోషాలు, శ్రేయస్సు నిండాలని కోరుకుంటున్నానని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని సమస్త మహిళలకు, ఆడబిడ్డలకు హృదయపూర్వక సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## కోరుట్ల రైల్వే స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలి: సీపీఐ



కోరుట్ల(ఆకాంక్ష) : జగిత్యాల జిల్లా కోరుట్ల రైల్వే స్టేషన్ లో ప్రయాణీకుల సౌలభ్యం కోసం తక్షణం మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన సీపీఐ నాయకులతో కలిసి పట్టణంలోని రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తొమ్మిదేళ్ల క్రితం నిర్మించబడిన రైల్వే స్టేషన్ ఇప్పటికీ పలు సమస్యలతో బాధపడుతోందని, వాటి పరిష్కారం కోసం దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ప్రయాణీకుల కోసం వాహనాల పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడం అత్యవసరమని విశ్వనాథం స్పష్టం చేశారు. అలాగే, గతంలో ఉన్న కల్లూరు రోడ్ నుంచి రైల్వే స్టేషన్ వరకు వచ్చే రహదారిని పునరుద్ధరించి, బీటీ అప్రోచ్ రోడ్డు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ముంబై, హైదరాబాద్, తిరుపతి, వరంగల్, విజయవాడ నగరాలకు రైలు సర్వీసులను కోరుట్ల స్టేషన్ నుంచే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. స్టేషన్‌లో ఉన్న సమస్యలపై వినతిపత్రాన్ని త్వరలోనే దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి ముక్రం తదితరులు ఆయనతో పాటు ఉన్నారు.

## గ్రూప్-2లో ఉద్యోగం సాధించిన పెద్దపల్లి జిల్లా జూలపల్లి యువకుడు

### – అభినందించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



పెద్దపల్లి (ఆకాంక్ష) : గ్రూప్-2లో విజయాన్ని సాధించిన యువకుడు దేవసాని వెంకటేష్‌ను అభినందిస్తూ జూలపల్లి గ్రామంలో ఘన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ప్రత్యేకంగా హాజరై వెంకటేష్‌తో పాటు ఆయన తల్లి దేవసాని లక్ష్మిని సత్కరించారు. అనంతరం రఘువీర్ సింగ్ మాట్లాడుతూ%ి% "వెంకటేష్ ఎంతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ద్వారా జూలపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ విజయం వెనుక ఆయన తల్లి కృషి అత్యంత ముఖ్యమైందని ఆమె త్యాగం, శ్రమ ఫలితంగానే ఈ రోజు వారి కుటుంబం గర్వించదగ్గ స్థాయికి చేరుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవసాని లక్ష్మిని శాలువాతో సత్కరించగా, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొలగాని సతీష్, కోడూరు మహేష్, మేర శ్రీనివాస్, నాడెం శ్రీధర్, బండి రాజిరెడ్డి, సాంబారి ఆంజనేయులు, మల్లెత్తుల కనుకయ్య, దీకొండ ఆంజనేయులు, సిరిపురం సత్యం, జంగం మహేష్, అమరగాని శ్రీను, అమరగాని శ్రీకాంత్, వేంసాని కొంరయ్య, ధరణి శ్రీను, కోడూరు ఆంజనేయులు, శ్రీనివాస్, రాజశేఖర్, కోడూరు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం కొత్తగూడెం జిల్లా ఐఎన్ఎన్ హెచ్ఆర్ఎఫ్ హ్యూమన్ రైట్స్ కొత్త కమిటీ నియామకం..



భద్రాచలం సెప్టెంబర్ 29(ఆకాంక్ష) : భద్రాచలం కొత్తగూడెం జిల్లా ఐఎన్ఎన్ హెచ్ఆర్ఎఫ్ హ్యూమన్ రైట్స్ ద్వారా కొత్త కమిటీ నియామకం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి ఐఎన్ఎన్ హెచ్ఆర్ఎఫ్ హ్యూమన్ రైట్స్ సంస్థ అధిపతి డా. విజయమోహనరావు,ముఖ్య అతిధిగా విచ్చేసి కమిటి నియామకాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమం లోడిజిసిఈఓ %డ% చైర్మన్ డా.ప్రవీణ్, డిజిసిఓఓ డా. జాన్ కాంతారావు,వైస్ ప్రసిడెంట్, డా.. పీటర్ నాయక్, నేషనల్ జనరల్ సెక్రటరీ లు హాజరైయ్యారు. 1) నేషనల్ షెడ్యూల్డ్ ట్రైబ్ రైట్స్ చీఫ్ గా డా. దిలీప్ కుమార్ ,జిల్లా కోర్దినేటర్స్..గా పెద్దాపుడి. కనకరాజు ( సాల్మానరాజు ), .జి. చిరంజీవి ( జాన్ పాల్ )లు నియమించినట్లు పేర్కొన్నారు. అలాగే మండల కమిటీ నియామకం కుడా నిర్వహించారు.మండల కమిటీ అడ్వైసర్ అండ్ వైస్ ప్రెసిడెంట్ డా.. ఎలిపి. యేసుజీవం, ప్రసిడెంట్గా కొ్ట్ర. బాబురావు, సెక్రెటరీ గా తన్నీరు కృష్ణ , జాయింట్ సెక్రెటరీ గా తెల్లం శ్రీనివాసరావు , ట్రసరర్ గా.మేకల. శ్రీనివాస్ నియమితులైనారు. ఈసందర్భంగా డా. విజయమోహనరావు మాట్లాడుతూ ఐఎన్ఎన్ హెచ్ఆర్ఎఫ్ నియమ నిబంధనలు కలిగి క్రమశిక్షణ తో భారత దేశములోని అన్ని ప్రాంతాలకు, ప్రజలకు సేవలు అందిస్తున్న ఏకైక హ్యూమన్ రైట్స్ సంస్థ అని తెలిపారు.. భారత దేశం చట్టమును గౌరవిస్తూ మానవ హక్కులను గౌరవిస్తూ అటు ప్రభుత్వంనకు ఇటు ప్రజలకు సమన్వయము తో అభివృద్ధికి పాటుపడుచు ప్రస్తుతం 25 స్టేట్స్ లో ఉన్నత మయిన మండల, స్టేట్, నేషనల్ కమిటీస్ కలిగి ప్రజలకు అండగా ఉన్నదని డా. విజయమోహనరావు తెలిపారు.

## పెద్దపల్లి జిల్లా రామగిరి ఖిల్లా రోప్‌వేకు కేంద్ర ఆమోదం

### – పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



పెద్దపల్లి సెప్టెంబర్ 29(ఆకాంక్ష) : రామగిరి ఖిల్లా పర్యాటకాభివృద్ధి దిశగా ఒక కీలక అడుగు పడింది. ఎంతోకాలంగా ప్రజలు, పర్యాటకులు ఆశించిన రోప్‌వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు సాధనలో పెద్దపల్లి ఎంపీ శ్రీ వంశీ గడ్డం గారు కీలక పాత్ర పోషించారు. పలు స్థాయిల్లో నిరంతర కృషి చేస్తూ, ప్రతిపాదనలు సమర్పించడం ద్వారా ఈ ఆమోదాన్ని తెచ్చారు. అధికారిక వివరాల ప్రకారం, రూ.2.46 కోట్లు వ్యయంతో 2.1 కిలోమీటర్ల పొడవైన రోప్‌వే నిర్మించనున్నారు. కోట పాదాల నుండి కొండపై ఉన్న కోట ప్రాంతానికి సులభంగా చేరుకునే వీలును ఈ రోప్‌వే కల్పిస్తుంది. భక్తులు, పర్యాటకులు ఇకపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా పైభాగానికి చేరుకోగలరు. అదనంగా రామగిరి పరిసరాల్లో పర్యాటకాభివృద్ధి కోసం మరో రూ. 2.5 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఎంపీ వంశీ గడ్డం మాట్లాడుతూ...రామగిరి ఖిల్లా చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశం. ఇక్కడ మౌలిక వసతులు అభివృద్ధి చేయడం కోసం నేను పదేపదే ప్రతిపాదనలు సమర్పించాను. ఇప్పుడు ఆ కృషి ఫలితమిచ్చింది. రోప్‌వే వల్ల పర్యాటకులకు సౌలభ్యం కలగడంతో పాటు స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు, చిన్న వ్యాపారులకు ఆదాయం పెరుగుతాయి. రామగిరి అభివృద్ధికి ఇది కొత్త అధ్యాయం అవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలులోకి వస్తే, రామగిరి ఖిల్లా జాతీయస్థాయిలో గుర్తింపు పొందడమే కాకుండా, తెలంగాణలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా వెలుగొందనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి

పెద్దపల్లి, సెప్టెంబర్ 29(ఆకాంక్ష) : సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.



## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలి


### – వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, సెప్టెంబర్ 29(ఆకాంక్ష) : ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...ఆశా కార్యకర్తల ద్వారా ప్రసవానికి దగ్గర గా ఉన్న గర్భిణీ మహిళలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. హౌ ప్రెగ్నెన్సీ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు అన్ని దశలలో ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, టీకాలు 100% జరిగేలా చూడాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని , పాఠశాలలను నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లల ఆరోగ్య స్థితి గతులను రెగ్యులర్ గా చెక్ చేయాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందజేయాలని అన్నారు. ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రతి హెల్త్ సెంటర్ పరిధిలో పక్కాగా జరగాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు టీవీ అనుమానితులను గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. సబ్ సెంటర్ నిర్మాణ మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జఫర్గడ్ పోలీస్ స్టేషన్ పేరు వింటేనే ఎస్సైలు వణికిపోతున్నారు




జఫర్గడ్, సెప్టెంబర్ 29 : జఫర్గడ్ పోలీస్ స్టేషన్ పేరు వింటేనే ఎస్సైలు వణికిపోతున్నారు. అందుకు గల కారణం జఫర్గడ్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐలు వరుసగా అనతి కాలంలోనే ముగ్గురు సస్పెండ్ అయ్యారు . జఫర్గడ్ ఎస్సైగా పనిచేస్తున్న రామ్ చరణ్ ను వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఆదివారం రోజున సస్పెండ్ చేశారు.



# క్రీడాకారిణి చికితకు ఘన సన్మానం...

## - ఎమ్మెల్సీ మల్క కొమురయ్య లక్ష రూపాయల ఆర్థిక సాయం....

పెద్దపల్లి, సెప్టెంబర్ 29(ఆకాంక్ష) : కెనడాలో ఇటీవల ముగిసిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ అండర్%-%21 విభాగం ఫైనల్‌లో కొరియా క్రీడాకారిణి పార్క్ యెరిన్‌పై విజయం సాధించి వరల్డ్ ఛాంపియన్ గా అవతరించిన పెద్దపల్లి జిల్లా ప్రతిభావంతురాలు తనిపర్తి చికిత ఘనతకు జిల్లావాసులు గర్వపడుతున్నారు. ఈ విజయానంతరం చికిత, బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు.ప్రపంచస్థాయి వేదికపై భారత్ కీర్తి పతాకాన్ని ఎగురవేసి, తెలంగాణ గౌరవాన్ని పెంచినందుకు ఎమ్మెల్సీ కొమురయ్య ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. “ఆర్చరీ పోటీల్లో చికిత చూపిన పట్టుదల, అచంచలమైన విశ్వాసం, అసాధారణ ప్రతిభ వలననే ఈ విశిష్ట ఫలితం సాధ్యమైంది. దేశం, తెలంగాణ గర్వించే స్థాయిలో చికిత నిలిచిందని ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కొమురయ్య, చికితకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఆడబిడ్డను క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించిన చికిత తల్లిదండ్రులను కూడా ఎమ్మెల్సీ అభినందించారు. “చికిత విజయం ప్రతి మహిళకు ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలతో ఎలాంటి శిఖరాన్నైనా అధిరోహించవచ్చని చూపించిన దారిదీపం. రాబోయే తరాల మహిళలకు ఆమె ఆదర్శంగా నిలిచిందని కొమురయ్య పేర్కొన్నారు.చికిత విజయంతో పెద్దపల్లి జిల్లా క్రీడా రంగం మరోసారి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యం సంతరించుకుంది.

# నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

## - రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్...





పెద్దపల్లి, సెప్టెంబర్-29(ఆకాంక్ష) : భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెవెన్యూ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం

## - సర్దార్ పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని బహుజనులు రాజ్యాధికారంలోకి రావాలి

## - గ్రామ గ్రామన, వాడ వాడలో పాపన్న గౌడ్ విగ్రహాలను నెలకొల్పాలి. పెరుమాండ్ల మధుసూదన్ గౌడ్, గోపా వ్యవస్థాపక అధ్యక్షులు



హన్మకొండ, సెప్టెంబర్ 29(ఆకాంక్ష న్యూస్): హన్మకొండ హంటర్ రోడ్ లో గల గౌడ హాస్టల్ భవనం వద్ద బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహామునకు భూమి పూజ కార్యక్రమం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపా వ్యవస్థాపక అధ్యక్షుడు పెరుమాండ్ల మధుసూదన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ 350 సం. క్రితమే మొగలాయి చక్రవర్తులు చేస్తున్న అరాచకాలను చూసి చలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారిని ఎదుర్కొనుటకు తన చుట్టూ ఉన్న బహుజన కులాలను చేరదీసి వారికి యుద్ధ మెలుకువలు నేర్పి మొగులాయి చక్రవర్తుల పైన మీద దండయాత్ర చేసి వారి కోటాలను కొల్లగొట్టి బహుజన రాజ్యాన్ని స్థాపించిన గొప్ప బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. అంత గొప్ప వీరుడు పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతి గ్రామంలో గౌడ కులస్తులు ప్రతిష్టించాలని, పాపన్న ను స్ఫూర్తిగా తీసుకొని బహుజనులు రాజకీయాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గోపా వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ గౌడ్, గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, గోపా గ్రేటర్ జిల్లా అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ పోశాల పద్మ - స్వామి గౌడ్, వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ పెరుమాండ్ల వెంకటేశ్వర గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు బోనగాని యాదగిరి గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బత్తని రమేష్ గౌడ్, అంబలా సూర్య నారాయణ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, డా. బొమ్మెర కుమార్ గౌడ్, మార్క రవి గౌడ్, జులూరి రంజిత్ గౌడ్, గట్టు నరేష్ గౌడ్, కునూరు రంజిత్ గౌడ్, బండారి జనార్దన్ గౌడ్, మాచర్ల శరత్ గౌడ్, ఆనంతుల రమేష్ గౌడ్, శ్రీపతి గోపి గౌడ్, తాబేటీ వెంకన్న గౌడ్, జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, గౌని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పులి మోహన్ గౌడ్, బొమ్మగాని ఆదర్శ గౌడ్, శ్రీపతి రమేష్ గౌడ్ పెరుమాండ్ల అనిల్, తీగల లక్ష్మణ్ గౌడ్, పంజల జ్ఞానేశ్వర్, చిర్ర సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళీ అమ్మవారు







వరంగల్, (ఆకాంక్ష న్యూస్)సెప్టెంబర్ 29 : వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరత్ర మహొూత్సవములు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఎనిమిదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం గంటలు 04-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మవారిని సరస్వతీమాతగా అలంకరించడానికి ఆంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని సరస్వతీమాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు. ఈ రోజు అమ్మవారు సాధకుడి బుద్ధిలోకి ప్రవేశిస్తుంది. సరస్వతీ మాతగా అలంకరింపబడిన అమ్మవారి దర్శనం వల్ల సాధకుడికి సకల విద్యలు సమకూరుతాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు అమ్మవారికి ఉదయం భద్రపీఠ సేవ సాయంకాలం అశ్వవాహన సేవ నిర్వహించారు. రేపు భద్రకాళి అమ్మవారి జాన్మోత్సవం. దుర్గ భద్రకాళిగా కోటి యోగిని గణములతో ప్రాదుర్భావం చెందిన రోజు. బతుకమ్మ కూడా దుర్గాష్టమినాడే జన్మించిందని ఆనాడే చద్దులు చేయడమనేది తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. ఈ రోజు కార్యక్రమాలకు శ్రీ సందెపూడి రవిశంకర్ మానస దంపతులు శ్రీ ముప్పిడి సుధీర్ రెడ్డి అర్పిత దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉబయ దాతలకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. రామల సునీత కార్యనిర్వాహణాధికారి %డ% సహాయ కమిషనర్, శ్రీ భద్రకాళి దేవస్థానం, వరంగల్.



చొప్పదండి మండలం మల్లన్న పల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో ఆడపడుచులందరూ చిన్నపిల్లలతో సహా పండు ముసలి వరకు ఆనందంగా ఆటపాటలతో గౌరమ్మను కొలిచి ఘనంగా నిర్వహించుకున్నారు.

**చొప్పదండి మండలం** (ఆకాంక్ష న్యూస్):





# సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే

జనగామ జిల్లా/ పాలకుర్తి సెప్టెంబర్,29(ఆకాంక్ష న్యూస్): పాలకుర్తి మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ పండుగను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. సాంప్రదాయ గీతాలు, పూల బతుకమ్మలతో మండల కేంద్రం పండుగ వాతావరణంలో కళకళలాడింది. తరువాత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఈ పండుగ మన సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాల సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో, పూలతో బతుకమ్మలను అలంకరించి, గీతాలు పాడుతూ జరుపుకోవడం సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని ,.అందరూ ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఆనందం గా ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు..



# సద్దుల బతుకమ్మ వేడుకలు

జనగామ టౌన్:సెప్టెంబర్:29 (ఆకాంక్ష న్యూస్) :జనగామ బానపురం ఐదవ వార్డు ఇందిరమ్మ కాలనీలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఆడపడుచులందరూఅంతరాలు మరిచే తారతమ్యాలు విడిచి ఆడపిల్లలందరూ చిన్నపిల్లలతో సహా పండు ముసలి వరకు ఆనందంగా ఒకచోటకు చేరి ఆటపాటలతో గౌరమ్మను కొలిచే పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే మన తెలంగాణ పండుగ ఆడబిడ్డలు అందరికీ ఒకే చోట చేరే గౌరమ్మను గంగమ్మ ఒడిలో చేర్చే అద్భుతమైన ఘట్టం చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ రోజు ఆటపాటలతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఎంతో ఆనంద ఉత్సాహాలతో సద్దుల బతుకమ్మను అంగరంగ వైభవంగా ఆడపడుచులందరూ ఎంతో ఘనంగా సద్దుల బతుకమ్మను జరుపుకుంటూ గౌరమ్మను గంగమ్మ ఒడిలో చేర్చే అపురూపమైన ఘట్టం

# బీసీల రిజర్వేషన్ పై కేసు వేయడం తగదు



జనగామ జిల్లా/ పాలకుర్తి సెప్టెంబర్ ,29 (ఆకాంక్ష న్యూస్): స్థానిక ఎన్నికల బిసి రిజర్వేషన్ లపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన బట్టెంగిరి మాధవరెడ్డి గారి తో తెలంగాణ రాష్ట్ర మోకుదెబ్బ అధికార ప్రతినిధి కమ్మగానీ వెంకటేశ్వర్లు గారు ఫోన్లో కేసు ఉపసంహరణ కై మాట్లాడారు.బీసీల రాజకీయ చైతన్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి బిసి రిజర్వేషన్లపై కేసు వేయడం తగదనీ వెంటనే మీరు కేసు వాపసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ గారూ మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితులలో వెనుకడుగు వేసేది లేదని బీసీల సంక్షేమ కోసం, చైతన్యం కోసం ఎంతవరకైనా వెళ్తామని కేసు వాపసు తీసుకోకపోతే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

# సింగరేణిలో దసరా సెలవును మార్చాలి : అప్పాని డిమాండ్



భూపాలపల్లి,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 29 : సింగరేణి సంస్థ దసరా పండగ, గాంధీ జయంతికి కలిపి అక్టోబర్ 2ను సెలవు దినంగా ప్రకటించిందని, ఇది ఏ మాత్రం సమంజసం కాదని దసరా సెలవును అక్టోబర్ 1 లేదా 3కు మార్చాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే దసరా పండుగ, అలాగే గాంధీ జయంతిని కార్మికులు, ప్రజలు గొప్పగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలో రెండు ఒకే రోజు పండగలు జరుపుకోవడం అసాధ్యమైనందున సమైక్యత, సమగ్రత కోసం దసరా పండుగ సెలవు దినాన్ని మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపిన మహాత్ముడి జయంతి రోజు జీవహింసకు పాల్పడడం చట్ట విరుద్ధమని, దసరా పండుగను కార్మికులు, కార్మిక కుటుంబాలకు సంతోషంగా, ఉల్లాసంగా జరుపుకోవడం అంటేనే మద్యం, మాంసం అని అందరికీ తెలుసని ఆయన అన్నారు. సింగరేణి కార్మికులకు అక్టోబర్ 2న దసరా సెలవు ఇవ్వడం వల్ల, కార్మికులు తల్లి మైసమ్మ దుర్గమాతకు మేకలు, గొర్రెలను కోళ్లతో గనుల వద్ద, ప్రతి వాడ మైసమ్మల వద్ద మొక్కులు చెల్లించుకుంటారని, అలాంటిది గాంధీ జయంతి రోజున జీవ హింస ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని దసరా సెలవును అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 3కు లేదా 1కి మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. కోల్ ఇండియాలోని పలు బొగ్గు సంస్థలలో కూడా దసరా సెలవును మార్చిని విషయాన్ని సింగరేణి సంస్థ కూడా పరిగణలోని తీసుకోవాలని ఆయన తెలిపారు. అంతే కాకుండా దసరాకు, గాంధీ జయంతికి కలిపి ఒకే రోజు సెలవు దినంగా పేర్కొనడం వల్ల సింగరేణి కార్మికులు ఒకరోజు వేతనంతో కూడిన సెలవు దినాన్ని నష్టపోతారని ఆయన వివరించారు. అందువల్ల దసరా, గాంధీ జయంతి పండుగలకు వేరు, వేరు రోజులలో సెలవు ప్రకటించాలని. సింగరేణి సిఎండిని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ డిమాండ్ చేస్తున్నదని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలబోయిన సుజెందర్, బ్రాంచి కార్యదర్శి రేణుకుంట్ల మల్లేష్, రాసాకట్ల నర్సింగరావు, పంద్రాల మల్లేష్, ఈర్ల సదానందం, అల్లం శ్రీనివాస్, రఘుపతి రెడ్డి, రాసకట్ల సాగర్, కే.సదానందం, బత్తుల స్వామి, తాంద్ర మొగిలి, కొత్తూరి మల్లేష్, బ్రాంచి నాయకులు ఓరమ్ లక్ష్మణ్, రాంచందర్ తో పాటు పొట్టి శ్రీరాములు, నాగుల రాజయ్య, ఎన్.రాజు, పునీత్రావు, అడపా రాజు కుమార్ లున్నారు.





# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి : రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

మంచిర్యాల,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 29 : స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వచ్చినందున నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు, బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియామకం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రక్షణ ఏర్పాట్లు ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి అధికారులు ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రచార అంశాలను వెంటనే తొలగించాలని, మీడియాలో వచ్చే ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ఎంపిక చేయబడిన జిల్లాలలోమూడు విడతలుగా, మిగతా జిల్లాలలో రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఎన్నికల నోటీసు జారీ, ఓటర్ల జాబితా ప్రదర్శన, నామినేషన్ల దాఖలు, పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, అప్పీలు, అప్పీళ్ల పరిష్కరణ, అభ్యర్థిత్వం ఉపసంహరణ, పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, పోలింగ్ నిర్వహణ, రీపోల్ ఉన్నట్లయితే సంబంధిత ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు, ప్రకటన ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి చర్యలకు తావు లేకుండా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత, సిసి టివి పర్యవేక్షణ,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన విడుదలైనందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అక్టోబర్ 23వ తేదీన నిర్వహించు మొదటి విడత ఎన్నికలలో 9 జెడ్పిటిసి, 62 ఎంపిటిసి స్థానాలకు, అక్టోబర్ 27వ తేదీన నిర్వహించు రెండవ విడత ఎన్నికలలో 7 జెడ్పిటిసి, 67 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యులకు జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 7 మండలాలలో 114 సర్పంచ్, 996 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 5 మండలాలలో 102 సర్పంచ్, 868 వార్డు సభ్యులకు, మూడవ విడతలో 4 మండలాలలో 90 సర్పంచ్, 816 వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 306 గ్రామపంచాయతీలలో 2 వేల 680 వార్డులు, 306 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, మరొకసారి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు సరిపడా అందుబాటులో ఉన్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి అయిలమ్మ ముని మనవరాలుకు ఘన సన్మానం

## - శ్రీ లలిత కామేశ్వర స్వామి ఆలయంలో ఆశీర్వచనం అందించి, పట్టు వస్త్రాలు సమర్పణ



పాల్వంచ,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 29 : తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు, భూమి కోసం,భుక్తి కోసం, విముక్తి కోసం రజాకార్లను ఎదురించి, ఎదురొడ్డి వీరోచిత పోరాటం చేసిన వీర వనత చిట్యాల ఐలమ్మ ముని మనవరాలు, తెలంగాణా మహిళా కమీషన్ సభ్యురాలు చిట్యాల శ్వేతా ఐలమ్మను సోమవారం పాల్వంచ బొల్లోరిగుడెం శ్రీ లలిత కామేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సన్మానించారు. స్థానిక వెంగళరావు కాలని యూత్ సభ్యులు పోచారపు శ్రీనివాసరావు, కుమ్మరికుంట్ల సురేష్, గాదెరాజుల శ్రీకాంత్, సిరిసింగాల రమేష్, అలవాల శ్రీకాంత్, మచ్చ ప్రవీణ్, రాపోలు శ్రీను, గుమ్మడి రాజుల యాదగిరి,సట్టు పరుశరాం,గుమ్మడి రాజుల మధు, మడిపెద్ది శ్రీకాంత్ ఆలయ ధర్మ కర్త శివలెంక అశ్విని కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి సాయి చైతన్య శర్మ శ్వేతా ఐలమ్మ దంపతులకు వేదొచ్ఛరణతో ఆశీర్వచనం అందించి దీవించారు. ఆలయ ధర్మకర్త, ఆలయ కమిటి సభ్యులు పట్టు వస్త్రాలను దంపతులకు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరితో పటు శ్వేతా ఐలమ్మను పాల్వంచకు రప్పించిన కేటీపీయస్ ఉద్యోగి బూర్గుల విజయ్ భాస్కర్ ను,ఇటీవల కేటీపీయస్ క్రెడిట్ సొసైటి ఎన్నికల్లో అధ్యక్షునిగా గెలుపొందిన నూనావత్ కేశులాల్ నాయక్, డైరెక్టర్ డోలి శ్రీనివాసరావులను, తెలంగాణా ఉద్యమకారులను ధర్మకర్త అశ్వని కుమార్ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్వేతా ఐలమ్మ మాట్లాడుతూ ఆలయ ధర్మకర్తకు, కమిటి వారికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఆలయంలో ఇంతటి గౌరవం లభించినందుకు శ్రీ లితత కామేశ్వర స్వామి వారికి ఋణపడి వుంటానని, భవిష్యత్ లో ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కాగా, తెలంగాణా ఉద్యమకారులు శ్వేతా ఐలమ్మను కలసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటీపీయస్ క్రెడిట్ సొసైటి అధ్యక్షుడు నునావత్ కేశులాల్ నాయక్, డైరెక్టర్ డోలి శ్రీనివాసరావు,బూర్గుల విజయ్ భాస్కర్,ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్, కమిటి సభ్యులు శనగ రామచందర్ రావు, రెడ్డిరాజుల వెంకట్, ఆనాబత్తుల సురేందర్, జూపూడి ప్రభాకర్,జానకి ప్రసాద్, చెరకు అశోక్,తెలంగాణా ఉద్యమకారులు మంజూర్, బుడగం నాగేశ్వర్ రావు, సీనియర్ జర్నలిస్ట్ చంద్ర నర్సింహా రావు, లావిద్య రవీంద్ర కుమార్ నాయక్, కాంపాటి దుర్గా ప్రసాద్, కాంపాటి మహేష్, బాలు,దుర్గాప్రసాద్, జర్పుల వెంకటేశ్వర్లు, పడిగిల శ్రీను, బొట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలకు ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా జిల్లా యంత్రాంగం

## - వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్.ఈ.సి.తో భద్రాద్రి కలెక్టర్



భద్రాద్రి-కొత్తగూడెం,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 29 : జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసిలకు, గ్రామపంచాయతీలకు ఐదు విడతల్లో నిర్వచించే ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉన్నట్లు భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్.ఈ.సి.) ఐ.రాణి కుముదిని, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై ఈ సమావేశంలో సమీక్ష చేశారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్.ఈ.సి.) ఐ.రాణి కుముదిని మాట్లాడుతూ, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు, రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ప్రకటించిందని, ఎంపీటీసీ (మండల పరిషత్ టెర్మినల్ కమిటీ), జడ్పీటీసీ (జిల్లా పరిషత్ టెర్మినల్ కమిటీ), గ్రామ పంచాయతీ ఎన్నికలు మొత్తం ఐదు దశల్లో నిర్వహించనున్నారన్నారు. ఎన్నికలపై జిల్లా కలెక్టర్లకు, ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై కలెక్టర్లు, పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరిస్తూ ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు రెండు విడతలలో జరుగుతాయని వివరించారు. ఈ మేరకు బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బంది నియామకం, మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన అన్ని బాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం వంటి ఏర్పాట్లలో పూర్తిస్థాయిగా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎలక్షన్ సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూపాలపల్లి సింగరేణి జిఎం కార్యాలయంలో సద్దుల బతుకమ్మ వేడుకలు

## - సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన జిఎం

భూపాలపల్లి,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 29 : సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సోమవారం జిఎం కార్యాలయ మహిళా ఉద్యోగులు రంగురంగుల బతుకమ్మలను అలంకరించి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపి, బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళలందరికీ చాలా ప్రత్యేకమైనదని ఆయన అన్నారు. అలాగే దుర్గాదేవి ఆశీస్సులు అందరికీ ఉండాలని జిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటూజిఎం ఎస్.కవీంద్ర, ఎజిఎం (ఈ అండ్ ఎం) మాల ఎర్రన్న, డీజీఎం (ఎఫ్అండ్ఏ) పి.రాజేశ్వర్, పర్సనల్ మేనేజర్ కావూరి.మారుతి, ఎన్విరాన్ మెంట్ అధికారి పోశమల్లు, పర్చేస్ అధికారి ప్రదీప్, పర్సనల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు, మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.



# సింగరేణిలో దసరా సెలవును అక్టోబర్ 3కు మార్చాలి

భూపాలపల్లి, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 29 : సింగరేణిలో దసరా సెలవును అక్టోబర్ 3 కు మార్చాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి ఎస్ అండ్ పి.సి. డిపార్ట్ మెంట్ ఏఐటియుసి పిట్ సెక్రటరీ సొప్పరి సాంబయ్య ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది. సోమవారం స్థానిక ఏరియా సెక్యూరిటీ కార్యాలయంలో ఏరియా సెక్యూరిటీ అధికారికి ఈ మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి.సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సిహెచ్.గోపాల్ రెడ్డి, షిఫ్ట్ ఇంచార్జ్ యు.బిక్షపతి, తాండూరి బాపు, ఎం.బిక్షపతి, సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది, ఏఐటీయూసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**విజేందర్ కు నివాళులు**

ఇటీవల ఆకస్మిక మరణం చెందిన భూపాలపల్లి ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచి కార్యదర్శి మధుగాని విజేందర్ మృతికి సంతాపంగా సోమవారం ఉదయం ఎస్ అండ్ పి.సి. డిపార్ట్ మెంట్ ఏఐటియుసి పిట్ కమిటీ ఆధ్వర్యంలో మౌనం పాటించి, అనంతరం ఘనంగా నివాళులు అర్పించారు.

# కేటికె.8 మేనేజర్‌గా జిఎంకు రిపోర్ట్ చేసిన సునీల్ కుమార్



భూపాలపల్లి,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 29 : ఈ నెల 20న అడ్రియాల ప్రాజెక్ట్ నుండి భూపాలపల్లి ఏరియాకు బదిలీ అయిన అడిషనల్ మేనేజర్ సునీల్ కుమార్ భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డికి రిపోర్ట్ చేశారు. కాగా సునీల్ కుమార్ భూపాలపల్లి ఏరియా కేటికె.8 మేనేజర్ (ఆపరేషన్) గా బదిలీ అయిన విషయం తెలిసిందే. కంపనీ ఉత్తర్వుల ప్రకారం ఆయన ఈ నెల 27న అడ్రియాల ప్రాజెక్ట్ లో రిలీవ్ అయి సోమవారం భూపాలపల్లి ఏరియాకు జిఎంకు రిపోర్ట్ చేశారు.

# పాల్వంచలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

## - స్వాగతం పలికిన మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 29: భద్రాద్రి జిల్లా పాల్వంచ పర్యటనకు సోమవారం వచ్చిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి పాల్వంచలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మెన్ కొత్వాల శ్రీనివాస రావు నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్ లో వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్వాల ఎంపీ రఘురామి రెడ్డి ని శాలువా బొకేలతో సత్కరించారు. ఎంపీ రఘురామి రెడ్డి పాల్వంచలో పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, జాలె జానకి రెడ్డి, బద్ది కిషోర్, వై.వెంకటేశ్వర రావు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, ఉండేటి శాంతి వర్ధన్, ఎస్.కె.చాంద్ పాషా, డిష్ నాగేశ్వర రావు, ఎర్రంశెట్టి మధు, వాసుమల్ల సుందర్ రావు, పాకలపాటి రోశయ్య చౌదరి, షేక్ భాషా, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కటుకూరి శేఖర్ కొత్తపల్లి రవి, శ్రీలతా రెడ్డి, బండి నాగరాజు, బోగిని సందీప్, వాసుమల్ల సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.




# దేవీ నవరాత్రులలో భాగంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా ఆయుధపూజ పాల్గొన్న భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రికొత్తగూడెం, సెప్టెంబర్ 29 : భద్రాద్రి-జిల్లా కొత్తగూడెంలోని హేమచంద్రాపురంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణంలో సోమవారం దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్, సీఐలు, ఆర్ఐలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఈరోజు ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులు , సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎస్పీ పాల్గొన్నారు.

# విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలి : జిల్లా కలెక్టర్




భద్రాద్రి-కొత్తగూడెం, **(ఆకాంక్ష న్యూస్)**సెప్టెంబర్ 29 : ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా భద్రాద్రి జిల్లా పంచాయతీల సమగ్రాభివృద్ధి కోసం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఆది కర్మయోగి కార్యక్రమం క్రింద ఉన్న 130 గ్రామ పంచాయతీలలో విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం అత్యవసరమని స్పష్టంచేశారు. గ్రామాల అభివృద్ధి కోసం బోర్వెల్ మరమ్మతులు, కొత్త బోర్వెల్‌లు, రోడ్లు, వాటర్ ట్యాంకులు, విద్యుత్ సదుపాయాలు, వ్యవసాయ ఆధునికీకరణ, డ్రోన్ల వినియోగం, ట్రాక్టర్లు, వాటర్ సెట్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, విద్యార్థుల కోసం డైనింగ్ హాల్స్, వైద్య సౌకర్యాలు, గ్రామాలలో పంట విస్తీర్ణం వివరాలు వంటి అంశాలను చేర్చి నివేదికలు సమర్పించాలని సూచించారు. సెప్టెంబర్ 30వ తేదీ లోగా అన్నిగ్రామ పంచాయతీలలోఆదిసేవా కేంద్రా లను ప్రారంభించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. విలేజ్ యాక్షన్ ప్లాన్ ను ఆన్ లైన్ పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను ఐటీడీఏ పీవో రాహుల్ పర్యవేక్షించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 2నఆది కర్మయోగి అభియాన్ అమలవుతున్న 130 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించాలని,ఆగ్రామసభలలో ప్రజల అవసరాలు,అభివృద్ధి సూచనలు, కార్యాచరణ లపై చర్చించి వాటిని ప్రణాళికల్లో ప్రతిబింబింపజేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సంబంధిత శాఖలు పరస్పర సమన్వయం కలిగి, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా, సమయపాలనతో కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# నైనీ బొగ్గు గని నుంచి ఎన్‌టిపిసి కణిహ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా కోసం సమావేశం

## కీలక పాత్ర పోషించిన సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీవీఓ



హైదరాబాద్,**(ఆకాంక్ష న్యూస్)** సెప్టెంబర్ 29 : ఒడిశా రాష్ట్రంలోని కణిహ ప్లాంట్‌కు సింగరేణి నైనీ బొగ్గు గని నుంచి బొగ్గు సరఫరా కోసం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) అధికారులతో సమావేశం జరిగింది. సోమవారం సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్), సీవీఓ వెంకన్న జాదవ్ ఆధ్వర్యంలో ఒడిశా రాష్ట్రంలోని ఎన్టీపీసీ తాలచర్, కణిహ అధికారులతో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. నరసింహారెడ్డి, సీజీఎం (ఓఅండ్ఎం) సత్యరామకృష్ణతో వెంకన్న జాదవ్ ముఖ్యమైన చర్చలు జరిపారు. నైనీ బొగ్గు గని నుంచి ఎన్‌టిపిసి కణిహ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా సాధ్యతపై ఈ సమావేశంలో సవివరంగా చర్చ జరిగింది. కణిహ ప్లాంట్‌కు నైనీ గని కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉండగా, 3000 మెగా వాట్ల (6.500) ఆ ప్లాంట్ సంవత్సరానికి 17 మిలియన్ టన్నుల బొగ్గు వినియోగిస్తోంది. నైనీ గని నుంచి వచ్చే జి10/జి11 గ్రేడ్ బొగ్గు ఎన్‌టిపిసి అవసరాలకు పూర్తిగా అనువుగా ఉంటుందని సమావేశంలో అధికారులు వెల్లడించారు. సమావేశంలో ఎన్టీపీసీ అధికారులు ప్రాథమికంగా ఎన్‌టిపిసి నైనీ నుంచి బొగ్గు కొనుగోలు చేయడానికి అంగీకారం తెలిపి, సరఫరా, రవాణా వ్యవస్థను సమర్థవంతంగా రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా మరో 800 మెగావాట్ల యూనిట్ పైప్ లైన్ ను విస్తరించే పనులు ప్రారంభమైనందున, రాబోయే కాలంలో బొగ్గు అవసరం మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ప్రస్తుతం తాలచర్‌లోని ఎంసిఎల్ గనుల నుంచి సరఫరా అవుతున్న బొగ్గుతో పాటు, నైనీ గని నుంచి బొగ్గు సరఫరా ప్రారంభమైతే ఎన్‌టిపిసికి విశేషమైన ప్రయోజనం కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. కాగా ఈ సమావేశం విజయవంతం కావడానికి వెంకన్న జాదవ్ కృషి, సమన్వయంతో కీలకపాత్ర పోషించారు.





# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

మంచిర్యాల, మందమర్రి,**(ఆకాంక్ష న్యూస్)** సెప్టెంబర్ 29 : తెలంగాణ ఆడపడచులకు ప్రీతి పాత్రమైన పండుగ బతుకమ్మ పండుగ, తొమ్మిది రోజుల పాటే జరిగే వేడుకల్లో చివరి రోజు సద్దుల బతుకమ్మకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండలాలలో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆడబిడ్డలు బతుకమ్మలు పేర్చడానికి రకరకాల పూలు తెచ్చి, భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. దీంతో జిల్లాలోని పట్టణాలు, మండలాలలోని వాడవాడలు పండుగ కళను సంతరించుకున్నాయి.బతుకమ్మల నిమజ్జనం కొరకు సింగరేణి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను, బతుకమ్మ ఘాట్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ, సింగరేణి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు బతుకమ్మల ఘాట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించారు. పోలీస్ శాఖ అద్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారు. బతుకమ్మ పూల దుకాణాలతో పట్టణం సందడిగా మారింది. మరో వైపు విజయదశమి సందర్భంగా వ్యాపార సముదాయాలు, వస్త్ర దుకాణాల్లో సందడిగా కనిపిస్తున్నాయి.

**ఆఖరి రోజుకే ప్రాధాన్యం....**

బతుకమ్మ పండుగలో ఆఖరి తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విజయదశమి (దసరా) పండుగ కంటే సద్దుల బతుకమ్మకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. మహిళలు నిండు మనసారా గౌరమ్మను ఆరాధిస్తారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆడిపాడతారు. బతుకమ్మ వేడుకలు మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమవుతుంది.ఎంగిలి పూల బతుకమ్మ,అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ, సద్దుల బతుకమ్మతో తొమ్మిది రోజులు మహిళలు వివిధ రకాల రూపాలలో, పూలతో, నైవేద్యాలతో బతుకమ్మను కొలుస్తారు.


**వాకిలిలో సందడి....**

సోమవారం సాయంత్రం ఆడబిడ్డలు నూతన వస్త్రాలు, ఆభరణాలు ధరించి, చూడచక్కగా అలకరించుకొని, బతుకమ్మను వాకిలిలో పెట్టి, చుట్టుపక్కన మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలు ఆడారు. దీంతో పట్టణం, మండలం అంతా జానపద గీతాలతో మార్మోగింది. చీకటి పడుతుందనగా బతుకమ్మలు తలపై పెట్టుకొని, బతుకమ్మ ఘాటుకు ఊరేగింపుగా చేరుకుని, అక్కడ సైతం బతుకమ్మలను పాటలు పాడి, ఆటలు ఆడి గౌరమ్మను పూజించి, నీటిలో నిమజ్జనం చేశారు. అనంతరం పసుపును ఒకరికొకరు పూసుకొని, నైవేద్యం సమర్పించారు. పెరుగన్నం, సజ్జముద్దలు, ఎండు కొబ్బరి అన్నం, పులిహోర, చపాతి ముద్దలు, బియ్యం, నువ్వులు, పల్లీలు, మొక్కజొన్న పొడుల ఫలారాలు అందరికీ పంచి పెట్టుకున్నారు.

**పల్లె, పట్టణంలో సందడే సందడి....**

తెలంగాణలో ఉన్న అతి పెద్ద పండుగల్లో దసరా ఒకటి. పల్లె, పట్నం అనే తేడా లేకుండా ప్రతి కుటుంబమూ పండుగను జరుపుకుంటారు. సోమవారం సద్దుల బతుకమ్మ, గురువారం విజయదశమి (దసరా) పండుగ సందర్భంగా పట్టణం, మండలంలో సందడి నెలకొంది. నూతన వస్త్రాలు, బంగారు, వెండి ఆభరణాలు, వాహనాలు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ గృహోపకరణాల కొనుగోళ్లతో జిల్లాలోని ముఖ్యవ్యాపార ప్రాంతాలన్నీ రద్దీగా కనిపిస్తున్నాయి. పట్టణంతో పాటు చుట్టుపక్కల పట్టణాలలోని వ్యాపార ప్రాంతాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. బంగారు ఆభరణాల సంస్థలు, వాహన సంస్థలు, అన్ లైన్ వ్యాపార సంస్థలు భారీగా పండుగ ఆఫర్లు ఇస్తుండటంతో అమ్మకాలు పెరిగాయి. మరోవైపు ఇళ్లలో పిండి వంటలు, సకినాలు, కారప్పూస, అరిసెల వంటి పిండి వంటలు తయారీలో కుటుంబాలల్లో పండుగ వాతావరణం నెలకొంది. దూరప్రాంతాల నుండి సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు స్వగ్రామానికి విచ్చేయడంతో పట్టణం, మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.

# స్థానిక అసోసియేషన్లు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి




మేడ్చల్ మల్కాజిగిరి,**(ఆకాంక్ష న్యూస్)** సెప్టెంబర్ 29 : స్థానిక అసోసియేషన్లు ప్రజా సమస్యల పరిష్కసరంలో ముందుండాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, ఖైరతాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. సోమవారం రోజు నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పట్లోల్ల నాగిరెడ్డి ప్యానల్ సభ్యులు మర్యాదపూర్వకంగా బండి రమేష్ ను కార్యాలయంలో కలిసిన సందర్భంగా ప్యానల్ సభ్యులను సన్మానం చేసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాలనీ సమస్యల పరిష్కారం కోసం నాగిరెడ్డికి ఎలాంటి సహాయ సహకారం కావాలన్నా అందిస్తామన్నారు.కాలనీని గేటెడ్ కమ్యూనిటీ లాగే అభివృద్ధి చేయాలన్నారు . ఇది పేరుకే సంక్షేమ సంఘం ఎన్నికగా ఉంది గాని టీఆర్ఎస్ పార్టీ వాళ్లు దీన్ని రాజకీయ పార్టీల మధ్య జరిగిన ఎన్నికలలా మార్చారని విమర్శించారు.ఇలాంటి పరిస్థితుల్లో కూడా నాగిరెడ్డి తనదైన కృషితో వారి ఫ్యానల్ సభ్యులు అందరూ కూడా విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణమన్నారు. ఇటీవల జరిగిన ప్రభాకర్ రెడ్డి నగర్,బాలాజీ నగర్,ఇందిరా గాంధీపురం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా 19 సంవత్సరాలుగా తను సేవలందిస్తున్నానన్నారు పట్లోళ్ల నాగిరెడ్డి 9 మంది సభ్యులతో కూడిన ప్యానల్ తో టైగర్ గుర్తుపై ఎన్నికలలో పోటీ చేశారు. ఇది స్థానిక సంక్షేమ సంఘం ఎన్నికలే అయినప్పటికీ రాజకీయాలు ప్రవేశించాయన్నారు సేవా భావంతోనే ముందుకెళ్తామని ప్రజా సమస్యలను అందరి సహకారంతో పరిష్కరిస్తామన్నారు డా.నాగిరెడ్డి ప్యానెల్ బి.నాగేశ్వర రావు,రాజు,పి. నరేశ్,పి శ్రీనివాస్,రాంబాబు, పెద్ద బాబు,లలిత యాదవ్,కె అపర్ణ డేవిడ్ రెండవ ప్యానెల్ కె.బిక్షపతి,కె రవీందర్,వెంకట్ రావు,యశోద,శారద,చంద్ర రెడ్డి,పవన్ నాయుడు,పవన్ కుమార్ రెడ్డి,వెంకట్రావు, పాల్గొన్నారు.కాలనీ వెల్ఫేర్ ఎలెక్షన్స్ లో ఇప్పటి వరకు ఏప్పుడు జరుగని రీతిలో 90% వినియోగించుకోవడం జరిగిందన్నారు. టైగర్ గుర్తు పి.నాగిరెడ్డి ప్యానెల్ కు 318 ఓట్లు పాల్ కాగఆటో గుర్తు,కె బిక్షపతి కి 274 ఓట్లు పోల్ అయ్యాయి.44 ఓట్ల మెజారిటీతో డా. పి. నాగిరెడ్డి విజయం సాధించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా గ్రీవెన్స్ డే



నిర్మల్ సెప్టెంబర్ 29**(ఆకాంక్ష న్యూస్)** : జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధం గా చూడాల న్నారు. తద్వారా ఫిర్యాదు దారునికి పోలీస్ శాఖ పై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.




# అయ్యప్ప ఆలయం నుంచి సుభాష్ నగర్ లింక్ రోడ్డు నిర్మించాలి

## అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేయాలి. సీపీఎం

ఇల్లెందు, **(ఆకాంక్ష న్యూస్)**సెప్టెంబర్ 29 :భద్రాద్రి జిల్లా ఇల్లెందు పట్టణంలోని 12వ వార్డు పరిధి లో గల అయ్యప్ప ఆలయం నుండి సుభాష్ నగర్ లింకు రోడ్డును వెంటనే నిర్మించాలని ఇల్లెందు సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేసిన సర్వే తో వెలుగు చూసిన అంశాలను వారు సోమవారం వెల్లడించారు. అయ్యప్ప ఆలయం నుండి సుభాష్ నగర్ కు 60మీటర్ల లింకు రోడ్డునునిర్మిస్తే సుభాష్ నగర్ లో 300కుటుంబాల వారు కూరగాయల మార్కెట్ కు రావడానికి కిలోమీటర్ దూరం తగ్గ తుందని వారు చెప్పారు. తాము సర్వే చేస్తున్నప్పుడు ప్రక్కనే వున్న అసంపూర్తి డబుల్ బెడ్రూం ఇళ్ల పునాదులు, పిల్లర్లు దర్శనమిచ్చాయాని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బస్తీ వాసులతో సిపిఎం ప్రతినిధి బృందం డబుల్ బెడ్రూం ఇళ్లు పరిశీలన చేయడం జరిగిందని, అక్కడి ప్రజలు తాము కిరాయి ఇళ్లలో ఉంటున్నామని, తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు ప్రభుత్వం సత్వరమే నిర్మించి ఇవ్వాలని ఆవేధన వ్యక్తం చేశారని వారు చెప్పారు. అందువల్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కింద ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్‌లు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించ కుంటే పేద ప్రజలు ఆక్రమించుకుంటారని వారికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ,మన్యం మోహన్ రావు, మాదారపు వెంకటేశ్వర్లు, తాళ్లూరి పద్మ సుభాష్ నగర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం



ఇల్లెందు,**(ఆకాంక్ష న్యూస్)** సెప్టెంబర్ 29:భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండ్ చెందిన సాగర్ తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ. పట్టణంలోని హెూటల్ లో పని చేసుకుంటూ జీవనం సాగించుకుంటున్నాడు. కొద్దిరోజుల క్రితం విజయవాడ హెూటల్లో పని నిమిత్తము రైలు ప్రయాణం చేస్తుండగా అనుకోకుండా రైలు కింద పడిపోగా తన ఒక కాలును కోల్పోయాడు. సాగర్ కు జరిగిన ప్రమాదం గురించి పట్టణంలో స్థానిక జేబీఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన తన చిన్ననాటి స్నేహితులకు తెలిసిన వెంటనే మిత్రులందరికీ కలిసి తమవంతుగా రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. సాగర్ స్నేహితులు కడారి వెంకటేష్, వేణు, రాజేష్, ఉపేందర్, యాసియా, కిషోర్, గడ్డం దిలీప్, మధు, రవీందర్ లు ఆర్థిక సాయం అందించడంలో తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో కడారి వెంకటేష్, ఉపేందర్, యాహియా, గడ్డం శ్రీకాంత్, చిటికెల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామవరంలో కాపు సీతా లక్ష్మీ, కాపు కృష్ణ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు



కొత్తగూడెం, **(ఆకాంక్ష న్యూస్)**సెప్టెంబర్ 29 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఏరియా రామవరం సింగరేణి బిల్డింగ్ ఆఫీస్ ఎదురుగా గ్రౌండులో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కాపుకృష్ణ ఫైర్ వర్క్స్ ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. కొత్తగూడెం ఆడపడుచులందరూ బతుకమ్మలు తీసుకొని వచ్చి బహుమతులు గెల్చుకున్నారు. మొదటగా బతుకమ్మలు తీసుకువచ్చిన ముగ్గురు మహిళలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే అందంగా, ప్రకృతి సిద్ధమైన పూలతో బతుకమ్మలు పేర్చిన ముగ్గురు మహిళలకు పట్టుచీరలు బహుమతులుగా ఇచ్చారు. వినసొంపుగా బతుకమ్మ పాటలు పాడిన ముగ్గురు మహిళలతో పాటు మరొక 10మందికి కన్సోలేషన్ బహుమతులు ఇచ్చారు. అద్భుతంగా డాన్సులు వేస్తూ, పాటలు పాడిన ముగ్గురు సీనియర్ మహిళలకు, జూనియర్లకు కూడా బహుమతులు ఇచ్చారు. అంతేకాకుండా, బతుకమ్మలు తీసుకు వచ్చిన మరో 100 మంది మహిళలకు కూడా బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ బహుమతులను మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ చేతుల మీదిగా ఇవ్వడం జరిగింది. కాగా మొదటి మూడు బహుమతులను ఆపాల లక్ష్మి, పిడుగు సత్యవతి, వెంపటి రమాదేవిలు అందుకున్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో బిఆర్ఎస్ నాయకులు తోగరు రాజశేఖర్, రామిళ్ల మధు, జినీత్, నవనీత్, పెంట్రాజు, సబ్బని శ్రీనివాస్, వెంపటి రవికుమార్, షణ్ముఖ, ప్రకాష్, పవన్, వినీత్, రోషన్, సోహల్, ఉపేంద్ర, సుమ, ఈశ్వరి, కళ్యాణి, శిరీష, పట్టణ ఆడపడుచులు పాల్గొన్నారు.

# బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఐటీడీఏ పీఓ రాహుల్



భద్రాచలం, సెప్టెంబర్ 29 : భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో గిరిజన కుటుంబాలకు ముఖ్యంగా గిరిజన మహిళలకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో సద్దుల బతుకమ్మ పండుగ అనేది చాలా పవిత్రమైన పండుగని బతుకమ్మ వేడుకలు ప్రారంభమైన రోజు నుండి ప్రతిరోజు మహిళలు వివిధ అలంకరణలతో వివిధ రూపాలతో బతుకమ్మలను తయారు చేస్తారని ఆయన తెలిపారు. చిన్న, పెద్ద అందరు కలిసి చాలా సంతోషంగా పాటలు పాడుతూ బతుకమ్మల ఆటలు ఆడి, ఒకరినొకరు సంతోషాన్ని పంచుకుంటారని, చివరి రోజు తిరొక్క పువ్వులతో బతుకమ్మను చేసి ఊరంతా ఒకచోటికి చేరి గౌరమ్మను పూజించుకునే గొప్ప పండుగ అని ఆయన పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మను తయారుచేసి అందరూ ఒకచోట గుమిగూడి ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఊరేగింపుతో బతుకమ్మలను నిమజ్జనం చేసి సంతోషంగా గడుపుతారని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పరిధిలో వివిధ శాఖలలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# కొత్తగూడెం బస్టాండ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, సెప్టెంబర్ 29 :అధికారుల నిర్లక్ష్యం వల్లే కొత్తగూడెం బస్టాండ్ కు ఈ దుస్థితి ఏర్పడిందనీ కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివ రావు అన్నారు. సోమవారం కొత్తగూడెం బస్టాండ్ కు చేరుకుని అకస్మిక తనిఖీ చేశారు. సిబ్బందిని వేధించడం మాని బస్టాండ్ అభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలని ఆయన ఈ సందర్భంగా డిపో అధికారులకు సూచించారు. నూతన బస్టాండ్ నిర్మాణం కోసం కృషి చేస్తా నని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాతదితరులు ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## ఉప్పు తగ్గించక్కర్లేదు..ఈ రెండూ తింటే చాలు హై బీపీ ఢమాల్!

సాధారణంగా మన ఇంటి పెరట్లో కూడా లభించే పండ్లలో అరటి ఒకటి. అరటిపండు మన ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తుందన్న విషయం తెలిసిందే. అయితే అరటిపండు గురించి ఓ అధ్యయనంలో సంచలన విషయాలు బయటికొచ్చాయి. అరటిపండు తినడం వల్ల హై బీపీని కూడా తగ్గించుకోవచ్చని తాజాగా చేపట్టిన ఓ అధ్యయనంలో తేలింది. అరటి మాత్రమే కాకుండా బ్రకోలీ తినడం వల్ల కూడా హై బీపీ తగ్గిపోతుందట. సాధారణంగా హై బీపీ ఉన్న వ్యక్తులు ఉప్పు కొంచెం తగ్గించుకోవాలని డాక్టర్లు చెబుతుంటారు. అయితే హై బీపీని తగ్గించడంలో ఉప్పు వినియోగాన్ని తగ్గించడం కంటే అరటిపండ్లు, బ్రోకలి వంటి ఆహారాలు చాలా సహాయపడతాయని సైంటిస్టులు కనిపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో హై బీపీ(అధిక రక్తపోటు)ఒకటి. హార్ట్ స్ట్రోక్, హార్ట్ ఫెయిల్యూర్ సహా అనేక రకాల గుండె సంబంధిత వ్యాధులకు, చిత్తవైకల్యం, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులకు ఇదే ప్రధాన కారణంగా ఉంటుంది. సాధారణంగా మనకు హైబీపీ ఉంటే తినే తిండిలో కొంచెం ఉప్పు తగ్గించుకోండి అని డాక్టర్లు సలహా ఇస్తుంటారు. అయితే కెనడా దేశంలోని యూనివర్శిటీ ఆఫ్ వాటర్లూ నిర్వహించిన తాజా పరిశోధనలో..తీసుకునే ఆహారంలో సోడియం(ఉప్పు)తగ్గించుకోవడం కంటే పొటాషియం,సోడియం శాతాన్ని పెంచుకోవడం బీపీని తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుందని తేలింది. ఈ విషయంలో అరటి, బ్రోకలి వంటివి హెల్ప్ చేస్తాయని పరిశోధనలో తేలిందని వాటర్లూ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ అనితా లేటన్ తెలిపారు. పొటాసియం,సోడియం రెండూ పొటాసియం,సోడియం అనేవి రెండూ ఎలక్ట్రోలైట్లు. ఎలక్ట్రోలైట్లు అంటే శరీరంలోని ద్రవాలతో కరిగి విద్యుత్ ఛార్జ్ ను కలిగి ఉండే ఖనిజాలు. ఇవి మన శరీరం సరిగ్గా పరిచేయడానికి చాలా అవసరం. కండరాలు కదలడానికి,సంకోచించడానికి ఈ ఎలక్ట్రోలైట్లు విద్యుత్ సంకేతాలను పంపుతాయి. నరాలు సమాచారాన్ని పంపడానికి, స్వీకరించడానికి ఈ ఎలక్ట్రోలైట్లు అవసరం. గుండె, కండరాలు, నరాలు సక్రమంగా పనిచేయడానికి ఇవి సహాయపడతాయి. వీటి సమతుల్యత లేకపోతే కండరాల బలహీనత,గుండె సమస్యలు, నరాల సమస్యలు వంటివి వస్తాయి. అరటి, బంగాళదుంప, పాలకూర, బీన్స్, చిలగడదుంపలు వంటి వాటిలో పొటాసియం అధికంగా ఉంటాయి..ప్రాసెస్ చేసిన ఆహారం, ఉప్పు వేసిన చిరుతుళ్లు వంటి వాటిల్లో సోడియం అధికంగా ఉంటుంది. ప్రారంభంలో మానవులు అలా ప్రారంభంలో మానవులు ఎక్కువగా పండ్లు,కూరగాయులు తినేవారని..అందువల్ల వారి బాడీ కంట్రోల్ సిస్టమ్ అధిక పొటాషియం,తక్కువ సోడియంతో బాగా పనిచేసేలా డెవలప్ అయి ఉండొచ్చని వాటర్లూ యూనివర్శిటీకి చెందిన హీహెచ్ డీ స్టూడెంట్ మెలిస్సా స్టాడ్ట్ అన్నారు. అయితే ప్రస్తుతం ఆహారాలలో సోడియం ఎక్కువగా, పొటాషియం తక్కువగా ఉంటుందని..ముఖ్యంగా సిటీల్లో నివసించేవాళ్లు తీసుకునే ఆహారాల్లో ఇలా ఉంటుందని తెలిపారు.

## రెస్టారెంట్స్ కి మించిన టేస్ట్..జ్యూసీ తందూరి చికెన్ ను ఇంట్లోనే ఈజీగా ఎలా చేసుకోవాలో చూడండి






నాన్ వెజ్ లో ఎక్కువమంది ఇష్టపడేది చికెన్. చికెన్ తో తయారుచేసే బోలెడు వెరైటీల్లో తందూరి చికెన్ ఒకటి. వాస్తవానికి చాలామంది దీనిని ఎక్కువగా రెస్టారెంట్స్ లోనే తింటుంటారు. అయితే తందూరి చికెన్ ను రెస్టారెంట్స్ ని మించిన టేస్ట్ తో ఉండేలా ఇంట్లోనే చేసుకోవచ్చు. దీనిని తయారుచేసుకోవడం కూడా చాలా ఈజీ. జ్యూసీగా చూస్తేనే నోరూరిపోయే తందూరి చికెన్ ను ఇంట్లోనే తయారచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

తందూరి చికెన్ తయారీకి కావలసిన పదార్థాలు –తందూరి చికెన్ జాయింట్స్ –కశ్మీరీ కారం –ఉప్పు –జీలకర్ర పొడి –నల్ల ఉప్పు –కారం –గరం మసాలా –శెనగపిండి –ఆవాల నూనె –పెరుగు –కసూరి మేథీ –ఆమ్చూర్ పొడి –సొంటి పొడి

తందూరి చికెన్ తయారీ విధానం –ముందుగా మస్లీన్ కాత్(చాలా మృదులమైన, తేలికైన, పారదర్శకమైన వస్త్రం)లో పెరుగు వేసి ఫ్రిడ్జ్ లో పెడితే అందులోని నీరు అంతా దిగిపోయి పన్నీరులా చిక్కగా హంగ్ కర్డ్ తయారు అవుతుంది. –స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 3 టేబుల్ స్పూన్ల ఆవాల నూనె పోసి వేడి చెయ్యండి. –ఆయిల్ బాగా వేడెక్కిన తర్వాత అందులో 1 టేబుల్ స్పూన్ శెనగపిండి వేసి కలిపితే అది పొంగుతుంది. అప్పుడు స్టవ్ ఆఫ్ చేసి అందులో అర టేబుల్ స్పూన్ కశ్మీరీ కారం వేసి కలిపి ఆ మొత్తాన్ని మాడకముందే ఓ బౌల్ లో వేయండి.

–తర్వాత అందులో అర టేబుల్ స్పూన్ కారం, కొద్దిగా ఉప్పు, అర టీస్పూన్ వేయించిన జీలకర్ర పొడి, అర టీస్పూన్ నల్ల ఉప్పు, అర టీస్పూన్ గరం మసాలా, అర టీస్పూన్ సొంటి పొడి, అర టీస్పూన్ ఆమ్చూర్ పొడి, 1 టేబుల్ స్పూన్ కసూరి మేథీ, 1 టేబుల స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, అర చెక్క నిమ్మరసం పిండి కలపండి.

–తర్వాత అందులో కొద్దిగా చిక్కన్ హంగ్ కర్డ్ వేసి మొత్తం కలిసేలా కలిపి ఇందులోనే 3 తందూరి చికెన్ కట్ జాయింట్స్ లేదా తందరూరి కట్ చికెన్ ముక్కలకు గాట్లు పెట్టి వేసి మెత్తం మసాలాను ముక్కలకు బాగా పట్టించాలి. –తర్వాత ఈ బౌల్ ను రాత్రంతా ఫ్రిడ్జ్ లో పెట్టాలి. –తర్వాత చికెన్ జాయింట్స్ ని గ్రిల్ పాన్ మీద పెట్టండి. దీనిని ప్రీహీటెడ్ ఓవెన్ లో 250 డిగ్రీల టెంపచేర్ మీద అరగంటసేపు గ్రిల్ చేయండి. అంతే జ్యూసీగా ఉండే తందూరి చికెన్ రెడీ. దీనిని స్పైసీ పుదీనా చట్నీతో తింటే నోట్లో బ్లాస్టే.

## మన ముత్తాతలు ఎక్కువగా ఈ స్వీట్స్ తినేవారట..



ఇప్పుడైతే అంతా పోష్ కల్చర్ వచ్చేసింది. చాలా మంది పిల్లలు కూడా ఖరీదైన.. ఫ్యాన్సీ ఆహరం తినడానికి ఇష్టపడుతుంటారు. కానీ మన పూర్వికులు మాత్రం అలా కాదు. ఎప్పటికీ సహజసిద్ధమైన ఆహారాన్ని తీసుకునేవారు. తామే పండించి దానిని తామే తినేవారు. అందుకే వాళ్ళు 80 సంవత్సరాలు దాటినా ఇంకా నడవగలుగుతారు, అలాగే చక్కగా మాట్లాడగలుగుతారు. వారు ఆ కాలంలో ఎక్కువగా తిన్న వంటకాల్లో కుడుములు కూడా ఒకటి. ఎక్కువగా కొర్ల పౌర్ణమి నాడు ఈ కుడుములు చేసుకుంటారు. ఆ రోజుల కుక్కల పండగ అని కూడా చెబుతుంటారు. ఈ నేపథ్యంలో ఆ రోజు కుడుములు చేసి కుక్కలకు నైవేద్యంగా పెడితే మంచి జరుగుతుందని నమ్ముతుంటారు. అయితే ఇప్పటి కాలంలో చాలా మందికి ఈ కుడుము ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈ స్టోరీలో కుడుములు ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? ఆ కుడుములు వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి అనేది తెలుసుకుందాం.

కుడుములు తయారీకి కావాల్సిన పదార్థాలు.. ఒక కిలో సజ్జలు అరకిలో బెల్లం రుచికి సరిపడా ఉప్పు ఉడకడానికి, పిండి కలుపుకోవడానికి సరిపడా నీళ్లు.

కుడుములు తయారీ విధానం.. సజ్జలతో చేసుకునే ఈ కుడుములు అత్యంత సులభంగా చాలా సింపుల్ ప్రాసెస్‌లో చేసుకోవచ్చు. ఈ కుడుములు తయారు చేసుకోవడానికి ముందుగా.. సజ్జలను కడుక్కొని ఆరబెట్టుకోవాలి. ఇప్పుడు ఆ సజ్జలను ఇంట్లో రోకలితో పిండి చేసుకోవాలి. రోకలి లేని వ్యక్తులు మిల్లుకు వెళ్లి కొంచెం మెత్తగా కాకుండా ఉండే విధంగా పిండిని పట్టించుకోవాలి. ఇలా మొత్తం కిలో పిండిని పట్టుకోవాలి. ఇప్పుడు ఆ పిండిని ఒక పెద్ద పాత్రలోకి తీసుకోవాలి. అందులో వేడి నీళ్ల కొంచెం కొంచెం కలుపుతూ పిండిని మిక్సీ చేసుకోవాలి. అలాగే ఆ వేడినీళ్ళతో పాటు బెల్లం కరిగించిన నీటిని కూడా పోసుకుంటూ బాగా కలుపుకోవాలి. ఆ తరువాత ఆ పిండిని కాసేపు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు వాటిని ఒక్కో ముద్దలాగా చేసుకోవాలి. మీకు నచ్చిన షేప్‌లో మీకు నచ్చినట్టు వాటిని ఒక గారేలాగా చేసుకోవాలి.

ఇప్పుడు ఒక కట్టెపుల్ల తీసుకొని.. మనం చిన్న చిన్న ముద్ద మాదిరిగా చేసుకున్న వాటికి మధ్యలో రంధ్రం చేయాలి. అలా పిండి మొత్తాన్ని చేసుకోవాలి. ఇప్పుడు ఒక గిన్నె తీసుకొని దానికి కింద టేకు ఆకులను వేసుకోవాలి. అలాగే దానికి పైన కొన్ని ఎండిన వరిగడ్డిని వేసుకోవాలి. ఇప్పుడు ఆ గడ్డిపై మనం ఒత్తి పెట్టుకున్న కుడుములు వేసుకోవాలి. ఇప్పుడు ఆ గిన్నెను పొయ్యి మీద పెట్టి ఉడికించుకుంటే ఎంతో రుచికరమైన, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే కుడుములు సిద్ధమైనట్లే. ఇంత సింపుల్ రెసిపీని మీరు కూడా ట్రై చేయండి. కుడుముల వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు.. తేలికగా జీర్ణమవుతాయి: ఆవిరిలో ఉడికించడం వల్ల కుడుములు తేలికగా జీర్ణమవుతాయి. ఇది జీర్ణవ్యవస్థపై ఒత్తిడిని తగ్గిస్తుంది. తక్కువ కేలరీలు: నూనెలో వేయించిన ఆహారాలతో పోలిస్తే, ఆవిరిలో ఉడికించిన కుడుములలో కేలరీలు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. గ్లూటెన్ రహితం: బియ్యం పిండి గ్లూటెన్ రహితమైనది కాబట్టి, గ్లూటెన్ అసహనం ఉన్నవారికి ఇది సురక్షితమైన ఆహారం. శక్తినిస్తాయి: బియ్యం పిండి కార్బోహైడ్రేట్ల యొక్క మంచి మూలం, ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది.

## ఘుమఘుమలాడే కాశ్మీరీ చికెన్ మసాలా




కాశ్మీరీ చికెన్ మసాలా తయారీకి కావాల్సిన పదార్థాలు: చికెన్ – 500 గ్రాములు జీడిపప్పు – 100 గ్రాములు ఎండుద్రాక్ష – 50 గ్రాములు పసుపు –వా టీస్పూన్ జీలకర్ర పొడి –వా టీస్పూన్ ధనియాల పొడి – 1 టీస్పూన్ గరం మసాలా –వా టీస్పూన్ కాశ్మీరీ మిర్చి పొడి – 1 టీస్పూన్ అల్లం–వెల్లుల్లి పేస్ట్ – 1 టీస్పూన్ టొమాటో (తరిగినది) – 1 నీరు – 1 కప్పు (అవసరానుసారం) నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు ఉప్పు – రుచికి సరిపడా కొత్తిమీర – గార్నిష్ కోసం.

కాశ్మీరీ చికెన్ మసాలా తయారీ విధానం: ఈ కాశ్మీరీ చికెన్ మసాలా తయారు చేసుకోవడానికి ముందు.. జీడిపప్పు, ఎండుద్రాక్షను కొద్దిసేపు నీళ్లలో నానబెట్టి, ఆ తరువాత మిక్సీలో వేసుకొని మెత్తగా రుబ్బుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక బౌల్ తీసుకొని.. అందులో పసుపు, జీలకర్ర పొడి, కాశ్మీరీ మిర్చిపొడి, ధనియాల పొడి, గరం మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్, తగినంత ఉప్పు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఇందులో చికెన్ ముక్కలు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత ఈ మిశ్రమం మొత్తాన్ని ఒక ముప్పై నిమిషాల పాటు మ్యారినేట్ చేసుకోవాలి. అంతే 30 మూత కప్పి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి అందులో నెయ్యి వేసుకోవాలి. నెయ్యి బాగా వేడెక్కిన తరువాత అందులో మ్యారినేట్ చేసుకున్న చికెన్ ముక్కలను వేసుకొని.. మీడియంగా వేయించుకోవాలి. ఆ తరువాత ఆ చికెన్ ముక్కలన్నిటినీ వేరే గిన్నెలో తీసుకోవాలి. ఆ తరువాత అదే కడాయిలో తరిగిన టమాటో ముక్కలను వేసుకోవాలి. అవి మెత్తబడేవరకు వాటిని వేయించుకోవాలి. ఇప్పుడు ఆ టొమాటోలు అరకప్పు నీళ్ల పోసుకొని రెండు నుంచి మూడు నిమిషాల పాటు మరిగించుకోవాలి. ఈ మిశ్రమంలో ముందుగా తయారు చేసుకొని పెట్టుకున్న జీడిపప్పు, ఎండుద్రాక్షల పేస్ట్ వేసుకొని కలుపుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో వేపుకొని పక్కన పెట్టుకున్న ముక్కలను వేసుకొని మళ్ళీ పది నుంచి పదిహేను నిమిషాల పాటు మూతపెట్టుకొని బాగా మరిగించుకోవాలి. తరువాత సిమ్‌లో ఉడికించుకుంటే చికెన్‌కు మసాలా బాగా పట్టి, చికెన్ మరింత రుచికరంగా మారుతుంది. ఇప్పుడు అందులో కారం, రుచికి సరిపడా ఉప్పు, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసుకొని కలుపుకొని కొంచెం నీళ్లు పోసుకొని కలుపుకోవాలి. ఇప్పుడు మూత తీసి, ఆ మసాలా మీద కొత్తిమీర చల్లుకుంటే ఎంతో రుచికరమైన కాశ్మీరీ చికెన్ మసాలా సిద్ధమైనట్లే. దీనిని రోటి, నాన్, జీరా రైస్‌తో తినొచ్చు. ఇది అద్భుతంగా ఉంటుంది.

# పొలిటికల్ పవర్ సినిమా న్యూస్



## ఓజిలో ఆటాపాట.. నేహా చెప్పిందే రైటు..



టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో నటించిన ఓజీ మూవీ రీసెంట్ గా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై దానయ్య, కళ్యాణ్ నిర్మించారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ మ్యూజిక్ అందించారు. సినిమాలో పవన్ సరసన ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటించగా.. శ్రియా రెడ్డి కీలక పాత్రలో పోషించారు. అయితే వీరితోపాటు డీజే టిల్లు ఫేమ్ నేహా శెట్టి సినిమాలో కనిపించనుందని కొద్ది రోజుల క్రితం జోరుగా ప్రచారం జరిగింది. స్పెషల్ సాంగ్ లో ఆమె సందడి చేయనుందని టాక్ వినిపించింది. ఆ సమయంలో నేహా కూడా ఆ విషయాన్ని కన్ఫర్మ్ చేసి.. సర్ప్రైజ్ ఇవ్వబోతున్నానని తెలిపింది. ఆ తర్వాత బిహైండ్ ది సీన్స్ వీడియో షేర్ చేసింది. కానీ తీరా సినిమా రిలీజ్ అయ్యాక.. ఆమెకు సంబంధించిన సాంగ్ లేదు. దీంతో ఒక్కసారిగా సినీ ప్రియులు, అభిమానులు షాకయ్యారు. ఏమైందోనని మాట్లాడుకున్నారు. ఆ విషయంపై సుజీత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. స్పెషల్ సాంగ్ గురించి ఏదైనా అనౌన్స్ మెంట్ చేశామా అంటూ తిరిగి క్వశ్చన్ చేశారు. అలా అయితే సినీ ప్రియులు.. నేహా ఎందుకు అలా చెబుతుందోనని ఆలోచించారు. ఇప్పుడు తమన్.. స్పెషల్ సాంగ్ పై క్లారిటీ ఇచ్చారు. సినిమా ఫ్లో కు నష్టం కలుగుతుందని తొలగించామని చెప్పారు. సాంగ్ ను ఫ్రెష్ గా తీసుకురావడానికి ప్లాన్ చేశామని, సోమవారం నుంచి థియేటర్స్ వెర్షన్ కు సాంగ్ ను యాడ్ చేస్తున్నామని తెలిపారు. దీంతో ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వెయిటింగ్ ఫర్ సాంగ్ అని చెబుతున్నారు నెటిజన్లు. కచ్చితంగా పాట చాలా ప్రత్యేకంగా ఉంటుందని కామెంట్లు పెడుతున్నారు. ఇక సినిమా విషయానికొస్తే.. పవన్, ప్రియాంక, శ్రియా రెడ్డితోపాటు అనేక మంది నటీనటులు కీలక పాత్రలు పోషించారు. ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, అభిమన్యు సింగ్, హరీష్ ఉత్తమన్, సుధేవ్, తేజ్ సప్రు, శుభలేఖ సుధాకర్ సహా పలువురు యాక్ట్ చేశారు. ముంబై బ్యాక్ డ్రాప్ తో గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపొందిన ఓజీ.. ఇప్పటి వరకు రూ.200 కోట్లకు పైగా రాబట్టినట్లు తెలుస్తోంది.

## చూపులతోనే మాయ చేస్తున్న చందమామ!




ప్రస్తుత కాలంలో హీరోయిన్లు ఏ రేంజ్ లో ఫిట్నెస్ మైంటైన్ చేస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నాలుగు పదుల వయసు దాటినా ఇంకా అంతే అందంగా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. దీనికి తోడు ఇద్దరు పిల్లల తల్లులైనా సరే తమ అందంతో.. నిత్యయవ్వనంతో అలరిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ హీరోయిన్స్ ని చూస్తే వీళ్ళు పిల్లల తల్లుల్లాగా అనిపించడం లేదు అంటూ నెటిజన్స్ కూడా కామెంట్లు చేస్తున్నారు.. అలా ఎప్పటికప్పుడు తన అందంతో, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న వారిలో కాజల్ అగర్వాల్ కూడా ఒకరు. ఈమధ్య నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. అటు సినిమాలలో కూడా అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయిన విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రేక్షకులను అలరించడానికి మరో ఔట్ ఫిట్ తో ఇంస్టాగ్రామ్ వేదికగా మన ముందుకు వచ్చేసింది. ఇందులో బ్లాక్ అండ్ వైట్ ట్రెండీ అవుట్ ఫిట్ ధరించి అందాలతో అలరిస్తోంది. కాజల్ అగర్వాల్ ను చూస్తే ఇంకా స్వీట్ 20 లాగే ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. కాటుక కళ్ళతో మాయ చేస్తూ నెటిజన్స్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా కాజల్ అగర్వాల్ షేర్ చేసిన ఈ ఇంస్టాగ్రామ్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఈమధ్య నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. అటు సినిమాలలో కూడా అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయిన విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రేక్షకులను అలరించడానికి మరో ఔట్ ఫిట్ తో ఇంస్టాగ్రామ్ వేదికగా మన ముందుకు వచ్చేసింది. ఇందులో బ్లాక్ అండ్ వైట్ ట్రెండీ అవుట్ ఫిట్ ధరించి అందాలతో అలరిస్తోంది. కాజల్ అగర్వాల్ ను చూస్తే ఇంకా స్వీట్ 20 లాగే ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. కాటుక కళ్ళతో మాయ చేస్తూ నెటిజన్స్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా కాజల్ అగర్వాల్ షేర్ చేసిన ఈ ఇంస్టాగ్రామ్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. కాజల్ అగర్వాల్ సినిమా కెరియర్ విషయానికి వస్తే.. తేజ దర్శకత్వంలో వచ్చిన లక్ష్మీ కళ్యాణం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. 2007లో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత 2009లో మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్ చరణ్ హీరోగా, రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన మగధీర సినిమాలో నటించిన కాజల్ కి ఇద్దరికీ ఇది రెండవ సినిమా కావడం గమనార్హం. అంతేకాదు ఈ ఇద్దరికీ బ్రేక్ ఇచ్చిన సినిమా కూడా ఇదే అని చెప్పవచ్చు. తర్వాత రామ్ పోతినేనితో కలిసి గణేష్, అల్లు అర్జున్తో ఆర్య 2 వంటి చిత్రాలలో నటించిన ఈమె.. 2010లో కరుణాకరన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా వచ్చిన డార్లింగ్ సినిమాలో నటించింది. ఆ తర్వాత బృందావనం, నా పేరు శివ, బిజినెస్ మాన్ ఇలా పలు చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఈమె తెలుగు సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా పేరు సొంతం చేసుకుంది. తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లో కూడా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న కాజల్ అగర్వాల్.. 2020 కరోనా లాక్డౌన్ సమయంలో వ్యాపారవేత్త, తన చిన్ననాటి స్నేహితుడైన గౌతమ్ కిచ్లును వివాహం చేసుకుంది. 2022 ఏప్రిల్ 19న వీళ్లకు ఒక మగ బిడ్డ కూడా జన్మించారు. ప్రస్తుతం ఇండియన్ 3 చిత్రంతో పాటు మరో రెండు మూడు సినిమాల లో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ.

## 100 రోజుల ముందు ట్రైలర్.. ఇదీ ప్లానింగ్ అంటే



పోస్టర్ మీద నాలుగైదు భాషల్లో రిలీజ్ అంటూ ఘనంగా ప్రకటించుకునేవాళ్లే కానీ.. పాన్ ఇండియా స్థాయిలో సరిగ్గా సినిమాను ప్రమోట్ చేసి రిలీజ్ చేసేవాళ్లు తక్కువ. పాన్ ఇండియా స్థాయిలో సినిమా ప్రభావం చూపాలంటే ముందుగా షూటింగ్ పూర్తి చేయడం, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా పర్ఫెక్ట్గా జరగడం.. ఇతర భాషల్లో డబ్బింగ్ సరిగ్గా ఉండడం.. దేశవ్యాప్తంగా ప్రమోషన్లు బాగా చేయడం చాలా అవసరం. కానీ ఈ ప్లానింగ్ అన్ని సినిమాలకూ పర్ఫెక్ట్గా జరగదు. పవన్ కళ్యాణ్ సినిమా 'ఓజీ' సైతం పాన్ ఇండియా మూవీనే. కానీ ఇతర భాషల్లో నామమాత్రంగా రిలీజైంది. ఐతే ప్రభాస్ సినిమా 'రాజా సాబ్' విషయంలో మాత్రం టీం పర్ఫెక్ట్ ప్లానింగ్తో రంగంలోకి దిగుతోంది. ప్రభాస్కు మిగతా ఏ ఇండియన్ స్టార్కూ లేని స్థాయిలో దేశవ్యాప్తంగా ఫాలోయింగ్, మార్కెట్ ఉన్న మాట వాస్తవం. దాన్ని పూర్తిగా ఉపయోగించుకునేలా 'రాజా సాబ్' టీం అడుగులు వేస్తోంది. 'రాజా సాబ్' చిత్రీకరణ పూర్తి కావచ్చింది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా చివరి దశలో ఉన్నాయి. ప్రమోషన్లు కూడా గట్టిగా చేసేలా ఉన్నారు. సినిమా రిలీజ్కు ఏకంగా 100 రోజుల ముందే దీని ట్రైలర్ను లాంచ్ చేస్తుండడం విశేషం. ఈ సోమవారం సాయంత్రమే ట్రైలర్ వస్తోంది. 'రాజా సాబ్' సంక్రాంతి కానుకగా జనవరి 9న రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. సరిగ్గా వంద రోజుల గ్యాప్ పెట్టుకుని ఇప్పుడే ట్రైలర్ లాంచ్ చేస్తున్నారు. బహుశా పాన్ ఇండియా సినిమాల్లో ఇంత ముందుగా ట్రైలర్ లాంచ్ అవుతున్న సినిమ ఇదే కావచ్చు. రిలీజ్ డేట్ ఖరారైపోవడంతో ఇప్పట్నుంచే విడుదలకు కౌంట్డౌన్ మొదలవుతుంది. ట్రైలర్ బాగుంటే పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులు సినిమా కోసం ఎదురు చూస్తారు. తర్వాత రెగ్యులర్గా ప్రమోషనల్ కంటెంట్ వదులుతూ.. దేశవ్యాప్తంగా ఈవెంట్లు చేస్తూ హైప్ను నెక్స్ట్ లెవెల్కు తీసుకెళ్లే ప్రయత్నం చేయనుంది టీం. ముందు ట్రైలర్ లాంచ్ చేసి తర్వాత పాటలు, ఇతర కంటెంట్ వదలడం అరుదైన విషయమే. ఎలాగూ విడుదల దగ్గర్లో రిలీజ్ ట్రైలర్ అంటూ ఇంకో ప్రోమో వదులుతారు. చూస్తుంటే 'రాజా సాబ్' రిలీజ్ టైంకి హైప్ వేరే లెవెల్కు వెళ్లేలాగే కనిపిస్తోంది.

## ఆ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ కోసం కళావతి!



'బేబిజాన్' తో కీర్తి సురేష్ బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కానీ తొలి సినిమా అమ్మడికి డిజాస్టర్ నే మిగిల్చింది. విజయంతో బాలీవుడ్లో మరిన్ని అవకాశాలు అందుకుంటుందను కుంటే? అందుకు ఆస్కారం లేకుండా పోయింది. ఇటు తెలుగులో కూడా అవకాశాలు రాలేదు. ప్రస్తుతం తమిళ్ లో రెండు సినిమాలు చేస్తోంది. 'రివాల్వర్ రీటా', 'కన్నె వేడి' చిత్రాల్లో నటిస్తోంది. మరి బాలీవుడ్ సంగతేంటి? అక్కడ లైట్ తీసుకున్నట్లేనా? అంటే నో ఛాన్స్ అంటూ మరో కొత్త ఛాన్స్ తో మురిపించేలా ఉంది. యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ కి జంటగా ఓ సినిమాలో ఛాన్స్ అందుకుందని బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇంతకీ ఏంటా సినిమా? అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీక్ ఆర్యన్-లవ్ రంజన్ మరోసారి చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఇద్దరు కలిసి ఐదవ సినిమా చేస్తున్నారు. ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలిసిందే. ఇటీవలే లవ్ రంజన్ కీర్తికి టచ్ లో కి వెళ్లి స్టోరీ నేరేట్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. కార్తీ కూడా పాత్ర నచ్చడంతో సానుకూలంగా స్పందించిందిట. అయితే ఆ పాత్రకు సంబంధించి టెస్ట్ షూట్ నిర్వహించిన తర్వాతే హీరోయిన్ ఎంపిక ఫైనల్ అవుతుందని లవ్ రంజన్ చెప్పాడుట. కీర్తితో పాటు మరో నలుగురు బాలీవుడ్ హీరోయిన్లకు స్టోరీ నేరేట్ చేసారుట. అందులో ఇద్దరు భామల్ని టెస్ట్ షూట్ అనంతరం ఎంపిక చేస్తారని వార్తలొస్తున్నాయి.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com